GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 09-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి




2లో

- బాలానగర్ లో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిలో ఐ కనీస మౌలిక సదుపాయాలు లేవు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మీద రుద్దితే ఊరుకోం
- బీసీలకు మొదటి ద్రోహి బిజెపి రెండవ ద్రోహి కాంగ్రెస్
- ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత



## పారిశ్రామికవాడలో పారిశుద్ధ్య

# నిర్వాహణపై అధికారుల శీతకన్ను..!

- పరిశ్రమల నుంచి వ్యర్థాలను రోడ్లపైకి, డ్రైనేజీలోకి వదులుతున్న వైనం
- వెరసి మురుగు, వ్యర్థాలతో నిండుతున్న రోడ్లు
- ప్రయాణాలు సాగించలేక అవస్థలు పడుతున్న ప్రజలు
- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు
- చర్యలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ నాయకులు కోలుకురి శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (క్రైంమిర్రర్) :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాటేదాన్ పారిశ్రామికవాడలో పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులుచూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో పారిశుద్ధ్యం పూర్తిగా దారి తప్పింది. దీంతో స్థానికంగా పారిశుద్ధ్యాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. వెరసి స్థానికంగా నిత్యం అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. పట్టించుకోవాల్సిన అధికారుల మౌనం కారణంగా స్థానికంగా ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే పారిశ్రామికవాడలో బతుకుదెరువు కోసం వచ్చి జీవనం సాగించే వారు ఎందరో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారుసైతం ఇక్కడే జీవనాన్ని సాగిస్తున్నారు. అయితే ఈ పారిశ్రామికవాడలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో స్థానికంగా బాబుల్‌రెడ్డి నగర్‌లో కంపెనీలలో ప్లాస్టిక్ కవర్లు రీసైక్లింగ్ చేసే పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి.

2లో

# మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్

శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (క్రైమ్ మిర్రర్) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ మినీ మేడారం సమ్మక్క%-%సారలమ్మ దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి సమ్మక్క సారల దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడు అల్లం రమేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాయ రాజయ్య, కిరణ్, మాయ బాలనర్సయ్య, సుధాకర్, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం రమేష్ యాదవ్ దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేడు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మొదటగా వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బాలానగర్ లోని పీహెచ్సీ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా సొంత భవనంతో పాటు అధునాతన పరికరాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కెపిహెచ్బి లోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన మధ్యలోనే ఆగిపోవడంతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులు ఎంఐజి నివాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాల పైన ఫిర్యాదు చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి జరిగింది అని అనుకున్నానే కానీ ఇక్కడ ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేసింది ఏమీ లేదని పేదల సమస్యలు పరిష్కారమే కాలేదని అన్నారు. ప్రస్తుతం పార్టీలో జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలు అందరూ బంగారు తెలంగాణ టీం వారిని వీరందరూ కలిసి ఉద్యమం చేసి పార్టీలో కొనసాగుతున్న వారిని అనగదొక్కి పైకి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాలను తొలగించి వాటిని మరల గాంధీ భవానికే పంపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లిగా చిత్రీకరిస్తూ ప్రజలకు పైన రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వీటిని తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# పారిశ్రామికవాడలో పారిశుద్ధ్య నిర్వాహణపై అధికారుల శీతకన్ను..!

స్థానికంగా వాటిని రీ సైకిల్ చేయడం ద్వారా ఉత్పన్నమైన మురుగు, వ్యర్థాల పట్ల స్థానికంగా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు స్థానికంగా ఉన్న నివాసాలకు తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెందడంతో పాటు వ్యర్థాలను డ్రైనేజీలోకి వదులుతున్నారు. ఈ కారణంగా స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలపై దృష్టి పెడితే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావనే వాదనలు ఉన్నాయి. అధికారులు ఈ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**డ్రైనేజీ జామై..నరకం..!**

స్థానికంగా వ్యర్థాలను రోడ్లపై వదలడం, డ్రైనేజీ కాలువలలోకి వదలుడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయి రోడ్లపై మురుగునీరు వచ్చి చేరుతుంది. తద్వారా సాధారణ ప్రజలు ప్రయాణాలు సాగించలేకపోతున్నారు. ఈవిషయాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని, స్థానికంగా ప్రయాణాలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వివరిస్తున్నారు.దీనికి తోడు తీవ్ర దుర్గంధం వేధిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు చర్యలు తీసుకోవాలి - కాంగ్రెస్ నాయకులు కోలుకురి శ్రీనివాస్ రెడ్డి**

స్థానికంగా ఈ నీటిని రోడ్లపైకి వదలడం, వెరసి డ్రైనేజీ వ్యవస్థ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయంపై



సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.....



## సర్పంచిగా అవకాశం ఇవ్వండ-అభివృద్ధి చేస్తా

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, సర్పంచిగా అవకాశం ఇవ్వాలని అలుగునూరు సర్పంచ్ అభ్యర్థి బంటు బద్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, తాగునీటి సమస్యలను పరిష్కరించడం, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సదుపాయాలు, పేదలకు గృహాలు, రైతులకు సహాయం వంటి అంశాలపై ప్రాధాన్యతనిస్తానని తెలిపారు.ప్రజా సమస్యలను అర్థం చేసుకుని, ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే పథకాలను చేరవేస్తా. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సమూహాల ద్వారా ఆర్థిక బలం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామాభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్‌కి ఘనంగా సన్మానం



**శంకర్ పల్లి డిసెంబర్.08:** శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ సురేందర్ గౌడ్‌కి ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి కి వార్డ్ మెంబర్స్‌కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వేద గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 న ఐడిపిఎల్ వర్కర్స్ కోపరేటివ్ హౌజింగ్ సొసైటీ....భగత్ సింగ్ నగర్ సొసైటీ ఎన్నికలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి కాలనీ డివిజన్లోని భగత్ సింగ్ నగర్ కాలనీ (ఐడీపీఎల్ వర్కర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్- టీబీసీ 259) సొసైటీ ఎన్నికలు ఈనెల 10న జరుగనున్నాయి. భగత్ సింగ్ నగర్ కాలనీ పేజ్-1 ఫేజ్-2, బాచుపల్లిలోని వెంచర్-2లో నివసిస్తున్న 474 మంది సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. సొసైటీలో 9 మంది డైరెక్టర్ల ఎన్నిక కోసం రెండు ప్యానల్ లతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 15 మంది బరిలో నిలిచారు. జనరల్ కేటగిరిలో 6, ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా ఎన్నిక కానున్నారు. ఎన్నికలలో గెలిచిన డైరెక్టర్లలో ఒకరు అధ్యక్షుడిగా, ఒకరు ప్రధాన కార్యదర్శిగా, ఒకరు ఉపాధ్యక్షుడిగా, ఒకరు కోశాధికారిగా, మిగిలిన ఐదుగురు డైరెక్టర్లుగా పనిచేస్తారు. సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ల పదవుల కోసం భగత్ సింగ్ లెగసీ %ఽ% ప్రోగ్రెస్ ప్యానెల్ 9 మంది, కొండా రెడ్డి ప్యానల్లో 5 మంది, స్వతంత్రులుగా ఒకరు పోటీ పడుతున్నారు. ఇందులో భగత్ సింగ్ లెగసీ %ఽ% ప్రోగ్రెస్ ప్యానెల్ ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా పోటీ లేకుండా ఏకగ్రీవం అయ్యారు. జనరల్ కేటగిరి ఎన్నికల్లో డైరెక్టర్లుగా విజయం సాధించేందుకు బరిలో నిలిచిన అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు.



# బ్యాటు గుర్తు ఓటు వేసి...దీటి విజయ-రాజును గెలిపించాలి..

**ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్**



**బెజ్జెంకి, డిసెంబర్ 08(క్రైమ్ మిర్రర్):** సిద్దిపేట జిల్లా , బెజ్జెంకి మండలం , దాచారం గ్రామంలో దీటి విజయ-రాజు (రజక) గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారిలు వారికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ...గ్రామం అభివృద్ధి చెందాలన్నా ఆదర్శ గ్రామంగా నిలవాలన్న అభివృద్ధి పథంలో నడవాలన్న యువతకు ప్రోత్సాహంగా నిలవాలన్న దీటి విజయ-రాజుకే మీ ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. మంచి వ్యక్తిని ఎన్నుకుంటే గ్రామం బాగు పడుతుందని అని అన్నారు. గ్రామ ప్రజలు గమనించి కష్టపడ్డ వారికే పట్టం కట్టాలని మీ అమూల్యమైన ఓటుతో విజయ-రాజు (బ్యాటు గుర్తు కు) ఓటు వేసి విజయ తీరాలకు చేర్చాలని అన్నారు. గత 20 సం,, చేదోడు వాదోడుగా మీ వెన్నంటే ఉంటూ కష్ట సుఖలలో పాలుపంచుకున్న దిటీ విజయ-రాజు ను అఖండ విజయంతో గెలిపించాలని గోపి రజక, విజయ్ లు కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రజక నాయకులు పాల్గొన్నారు...

# విద్యా వికాస్" ఉపకార వేతనాలు పంపిణీ

**జీవితాలను మార్చేది చదువేనని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంఈఓ గోలి శ్రీనివాస్**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 08(క్రైమ్ మిర్రర్):** జీవితాలను మార్చేది చదువేనని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంస్థాన్ నారాయణపురం ఎంఈఓ గోలి శ్రీనివాస్ ఉద్బోధించారు. భారత్ వికాస పరిషత్ కొమరం భీమ్ శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపురంలోని జేవియర్ స్కూల్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రూ.5000 చొప్పున 8 కుటుంబాలకు విద్యా వికాస్ ఉపకార వేతనాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థికి లక్ష్యం, క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. భారత్ వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేందర్ మాట్లాడుతూ, వివిధ కారణాలతో తండ్రులను కోల్పోయిన 600 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఏడాదికి రూ 5000 చొప్పున విద్యా వికాస్ ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. భారత్ వికాస పరిషత్ ద్వారా స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులకు సంస్కారం, సేవ నేర్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఏటా 2500 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, విద్యార్థులకు వీల్ చైర్స్ అందిస్తున్నామని, రోగులకు చౌక ధరలో జెనరిక్ ఔషధాలు సరఫరా చేస్తున్నామని, డయాగ్నస్టిక్స్ పరీక్షలు చేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి కొమరం భీమ్ శాఖ అధ్యక్షుడు చికూరి వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చిమిరియాల మాజీ సర్పంచి స్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక పరిష్కారం ఎప్పుడు




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు? ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ వారిని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న ప్రభుత్వ వైఖరి సరికాదని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో విజయ డయాగ్నస్టిక్ ఖమ్మం వారి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. పెన్షనర్లకు ఉచిత ఆరోగ్య కార్డుల మంజూరి నీటి మీద రాతలు లాగా మారాయని. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయకుండా రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన ప్రయోజనాలను విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను కొనసాగిస్తూ కేవలం రిటైర్డ్ ఉద్యోగులను మాత్రమే ఈ రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటించిన 700 కోట్లు అయినా ప్రతి నెల విడుదల చేసి పెన్షనర్లను ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ గాంధీ చౌక్ కమాన్ బజార్ నెహ్రూ నగర్ యూనిట్ల బాధ్యులను ఈ సందర్భంగా జిల్లా శాఖ సత్కరించింది. పెన్షనర్ల జీవన ప్రమాణ పత్రాలను రెండు నెలల వరకు నిరంతరంగా కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గాదేవి జిల్లా సహాయ కార్యదర్శి టి జనార్దన్ రావు ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు సుగుణ రాజేంద్రన్ పి జానయ్య రాష్ట్ర కౌన్సిలర్స్ సి బాబురావు వజ్ర శ్రీనివాస్ రావు కె రామ్ మోహన్ రావు వై కాజా మోయునిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో ఉంగరం

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఎలికేటి భరత్ ప్రచారాన్ని మరింత దూకుడుగా కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వాదంతో గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ముందుకు సాగుతున్న భరత్, ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. అనంతరం భరత్ గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, సేవ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు గ్రామ ప్రజల నుండి లభిస్తున్న మద్దతు ప్రచారానికి మరింత ఉత్సాహాన్నిస్తోందని భరత్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు 'ఉంగరం' గుర్తుపెట్టుకోవాలని ఆయన ఇంటింటా ప్రచారం ద్వారా కోరారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసిపోతూ, అభివృద్ధి పరమైన హామీలతో ముందుకు సాగుతున్న భరత్ ఇతర అభ్యర్థులతో పోలిస్తే ప్రచారంలో ముందంజలో ఉన్నారనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది...

# రుక్మిణి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** పండుగలు, పూజల వలన ప్రజలలో మానసిక ప్రశాంతతో పాటు ఆధ్యాత్మిక చింతన నెలకొంటుందని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఆనందబాగ్ లో బ్రాహ్మణ సేవ సంఘ్ సమైక్య వారు నిర్వహించిన రుక్మిణి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబోయే క్రిస్మస్ పండుగలో భాగంగా మినీ క్రిస్మస్ కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.



# విద్యావంతులకు "హత్నూర సర్పంచ్" గా అవకాశం ఇవ్వండి

- బీజేపీ సర్పంచ్ అభ్యర్థి పోట్ల గల్ల శంకర్
- ప్రచారంలో దూసుకుపోతున్న హత్నూర బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి
- బస్టాండ్ వద్ద సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మించి ఇస్తానని హామీలి
- ఎంపి రఘునందన్ రావు సహకారంతో హత్నూర లో రోడ్ల విస్తరణ
- బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి వైపే హత్నూర ఓటర్ల మొగ్గు






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 08:** హత్నూర గ్రామాన్ని అభివృద్ధి చెయ్యడమే తన లక్ష్యమని బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పొట్లగల శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్ మాట్లాడుతూ.. తాను ఒక విద్యావంతుడిగా ప్రజల సమస్యల పై అవగాహన ఉన్న వ్యక్తిగా పని చేసి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన వారంరోజుల్లో బీజేపీ ఎంపి రఘునందన్ రావు సహకారంతో, స్థానిక మండల అధ్యక్షుడు నాగ ప్రభు, మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం సహకారం తొ ఆర్థిక వనరులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని అన్నారు. మొట్ట మొదట బస్టాండ్ వద్ద మహిళలకు, సాధారణ ప్రయాణికుల కొరకు మరుగుదొడ్లు సొంత నిధులతో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. హత్నూర గ్రామమంలో రోడ్డు డివైడరని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామంలో అక్కడక్కడ నిలువ ఉన్న మురికి నీరును ఊరి బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు చేపడుతామన్నారు. గ్రామంలో అన్ని వార్డుల్లో, ప్రధాన రహదారిపై వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. దాంతో పాటు ప్రధాన కూడళ్లలో హై మాస్క్ లైట్స్ బిగిస్తామని హామీ ఇచ్చారు. లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని గంగమ్మ గుడి నుండి నడిమి చెరువులోకి వచ్చేలా చర్యలు తీసికుంటామని అన్నారు. గ్రామంలో యువత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. యువత కొరకు క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ప్రజల, సీనియర్ సిటిజన్ ల కొరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. యువత, విద్యావంతుల కొరకు గ్రంథాలయం అభివృద్ధి చేస్తూ.. పోటీ పరీక్షల కొరకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామని అన్నారు. స్థానిక నిరుద్యోగులకు మండలంలోని పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందు కొరకే తనను గెలిపించాలని గ్రామస్తులకి పోట్లగల్ల శంకర్ విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మహిళలు, యువకులు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పంచాయితీ ఎన్నికలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుటకు ముందస్తుగా మండలంలోని వెంకేపల్లి గ్రామంలో పోలీసులు సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యపేట డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి హింసాత్మక ఘర్షణలు జరిగిన ఎన్నికల నియమావళి అనుసరించి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, నూతనకల్ ఎస్సై నాగరాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడుతా ఆశీర్వదించండి

**-దండు మల్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్**



**చౌటుప్పల్.డిసెంబర్ 08. క్రైమ్ మిర్రర్ :** దండు మల్కాపురం గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈద్దుల మస్తాన్ బాబు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం దండు మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన మస్తాన్ బాబు యాదవ్, మాట్లాడుతూ.. గ్రామంలో దళిత, బిసి,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు. రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధిని సాధిస్తా

- తూప్రాన్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్



**చౌటుప్పల్.డిసెంబర్ 8. క్రైమ్ మిర్రర్:** ప్రజలు ఆశీర్వదించి సర్పంచుగా గెలిపిస్తే తూప్రాన్ పేట గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తూప్రాన్ పేట బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులుగా ఉన్నారని వారిని స్థానిక పరిశ్రమలలో పరిశ్రమ యజమాన్యంతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి నోచుకోలేదో అక్కడ అట్టి నిర్మాణాలు చేపడతానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో మహిళా సంఘ భవనాలు అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి నిర్మాణం చేపట్టేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో జాతీయ రహదారికి ఇరుపక్కల తూప్రాన్ పేట గ్రామం ఉండడంతో ఒకపక్క వాహనదారులకు మరోపక్క పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు అది నిలయంగా మారిందని, అట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. చుట్టూ పరిశ్రమలు ఉన్న ఇప్పటివరకు గ్రామానికి సి ఎస్ ఆర్ నిధులు వస్తున్నాయో రావటం లేదో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు. కచ్చితంగా సి ఎస్ ఆర్ నిధులను గ్రామానికి తీసుకువచ్చి వాటి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఉన్న సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ఆనాటి నుండి పాలకులు గ్రామ ప్రజల ఓట్లను దండుకుంటున్నారే తప్ప ఎవరు కూడా గ్రామ సమస్యలు తీర్చలేక పోవడం విట్టూరంగా ఉందన్నారు. సమస్యలు తీరాలంటే ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకుడు ఈ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారని, వారు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, రాష్ట్రంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారనే నమ్మకం కచ్చితంగా ఉందని అన్నారు. వారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్పేట కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు బక్కతట్ల లింగస్వామి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం రమేష్, కార్యదర్శి చంచల భరత్, బక్కతట్ల శ్రీకాంత్, బుజ్జి స్వామి, ఎర్ర శ్రీధర్, వంటల ప్రవీణ్,బక్కతట్ల లింగస్వామి, బొజ్జ అజయ్, మనెమ్మ, బుచ్చమ్మ, సందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి బీసీ సంఘం మద్దతు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ కు బీసీ సంఘం నాయకుడు సాయిని యాదగిరి తమ సంఘం తరఫున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి బిడ్డగా రమేష్ ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ మాట్లాడుతూ బీసీ సంఘం మద్దతు ఇవ్వడం సంతోషకరమని తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి వలిగొండ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని,గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి దీవించి మీ యొక్క అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి గెలిపించగలరని కోరారు.



## 39వ శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవ ఆహ్వానం పోస్టర్ రిలీజ్

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 08 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సోమవారం రోజు దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో 39వ మండల పూజ మహోత్సవ ఆహ్వానము పోస్టరు రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురుస్వామి మరియు అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ... 39వ మహా మండల పూజ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ నెల 15-12-2025 సోమవారం 11 గంటలకు స్వామివారి అభిషేకము 16-12-2025 మంగళవారము ఉదయం 9 గంటలకు కుంకుమార్చన సాయంత్రం 4 గంటలకు స్వామివారి ఊరేగింపు మరియు 17- 12- 2025. బుధవారము సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది కావున దేవరకొండ నియోజకవర్గం లోని ప్రజలు మరియు దేవరకొండ పట్టణంలో ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మరియు ఈ సంవత్సరం అభిషేకము మరియు మహా పడిపూజ దాత జల్ల రోహిత్ ,కన్నె స్వామి వేలం పాటల్లో దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ సభ్యులు కొత్త సుబ్బారావు, పులిజాల సన్నీ, గురు స్వాములు నక్క వెంకటేశ్వర్లు క్లబ్, అర్థం రమేష్, నారాయణదాసు చండీశ్వర్, జల్దా భాస్కర్, నర్రా తిరుపతయ్య, రేవల్లి వెంకటయ్య, లకుమారపు మల్లయ్య, పెండకర్ జయంతి, పున్న శైలజ, లింగంపల్లి యాదయ్య, ఆలయ సూపర్ వైజర్ గంజి శ్రీనివాసులు తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు...

## ఘనంగా సన్మాన కార్యక్రమం

**శంకర్ పల్లి డిసెంబర్:08** పర్వేద గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఎన్కతల సురేందర్ గౌడ్ మరియు ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి మరియు 10 వార్డ్ మెంబర్స్ అందరికీ పర్వేద గ్రామ నూతన పాలకవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పర్వేద రజక సంఘం తరపున చిరు సన్మానం చేయడం జరిగింది.



# సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల మేనిఫెస్టో ఆడపిల్ల పుడితే 5వేలు కానుక

**తుంగతుర్తి ( క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని గుడి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు జయపాల్ నాయక్ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నాడు. లీగల్ పేపర్ పై ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించటం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికైతే 5 సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో వచ్చే జీతబత్యాన్ని ప్రాధమిక పాఠశాలలోని మౌలిక వసతులకు వినియోగిస్తానని, ఎన్నికైన రెండున్నర సంవత్సరాలకు ప్రజా అభిప్రాయ సేకరణ (రెఫరెండమ్) ప్రకటిస్తాను.గ్రామ ప్రజాభిప్రాయ మేరకు నా సేవ నచ్చకపోతే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తాను .పదవి కాలంలో గ్రామస్తులనుండి ఏది ఆశించకుండ, ఆక్రమాలకు,అన్యాయాలకు పాల్పడకుండ స్వచ్ఛందగా పని చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల్లో బ్రుణహత్యల పై అవగాహన కల్పించి పుట్టిన ప్రతి ఆడపిల్లలకు 5000 /- రూపాయలు కానుకగా ఇస్తానని ప్రకటించారు.నిత్యం గ్రామంలో ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాను.గవీధి కుక్కల, కోతుల బెడదల లేకుండా చేస్తానని, గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ డీలర్ షాప్, గ్రామపంచాయతి భవనం, కమ్యూనిటీ హాల్ మంజూరు చేయిస్తాను అని తెలిపారు.ప్రతి 6 నెలల ఒకసారి ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తానని తెలిపారు. ఆడపిల్ల






పెళ్లికి హార్దిక సహాయం, పారిశుధ్య కార్యక్రమాలు, గ్రామపంచాయతీ నిధులు పారదర్శకంగా వినియోగం, యువత క్రీడలకు సంబంధించి స్పోర్ట్స్ వస్తువులు సమకూరుస్తానని, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యల కొరకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుంటే ప్రజలు నిలదీయవచ్చని అన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**

**తుర్కయంజాల్, డిసెంబర్ 08:** కేంద్రం ప్రభుత్వం తెచ్చిన నూతన విత్తన చట్టం ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. ఈ చట్టం ముసాయిదా పూర్తిగా రైతుల నడ్డి విరిచేలా, కార్పొరేట్ శక్తులకు కాపుకాసేలా ఉందని పద్మ మండిపడ్డారు. నూతన సీడ్స్ బిల్లు, ఎలక్ట్రిసిటీ బిల్లులకు వ్యతిరేకంగా తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పశ్య పద్మ మాట్లాడుతూ నూతన విత్తన చట్టం బిల్ల చిన్న రైతులపై దాడి చేసేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విత్తన స్వావలంబనను కార్పొరేట్ శక్తులకు అప్పగించేలా ఉందన్నారు. ఇది ఆర్ఎస్ఎస్, బీజేపీ రాజకీయ కుట్రలో భాగమేనని, ఈ బిల్లు



ద్వారా విత్తనాల ధరలను అధికంగా నిర్ణయించేలా కార్పొరేట్ కంపెనీలకు గుత్తాధిపత్యం లభిస్తుందని ఆరోపించారు. నూతన సీడ్స్ బిల్లు వల్ల రైతుల హక్కులను హరించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు బలహీనపడే అవకాశం ఉందన్నారు. అలాగే నూతన ఎలక్ట్రిసిటీ బిల్లు వల్ల విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ పంపిణీ, ఉత్పత్తి విభాగాలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే కుట్ర చేస్తున్నారని పశ్య పద్మ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నారాయణరెడ్డి, రైతు నాయకులు బి.ఎల్లేశ్, వి.రాము, వి.ముత్తయ్య, జి.యాదగిరి, ఎన్.పద్మ, ఎన్.సత్తమ్మ, సీపీఐ నాయకులు ఆర్.అండాలు, కె.నరేందర్ గౌడ్, ఎ.అంజమ్మ, బి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించండి

**పొత్తు ఉన్నా లేకపోయినా వామపక్ష పార్టీల అభ్యర్థులకు ఓటర్లు అండగా ఉండాలి**

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**క్రైమ్ మిర్రర్ (హుజూర్ నగర్):** నేరేడుచర్ల ,పాలకవీడు మండలాల్లో సిపిఐ -సిపిఎం పార్టీల తరపున సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా పోటీ చేస్తున్న వారికి ఓటర్లు అండగా నిలబడి వారిని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలిసి మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా, ఏ పార్టీ వారు కేంద్రంలో మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజలకు అవసరమైనప్పుడు ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సి వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడేది కమ్యూనిస్టులు అనే విషయం లోక విదితమేనని, ఈనాడు దేశ పౌరులు అనుభవించే ప్రతి సౌలభ్యం కూడా వావపక్ష పార్టీలు ఉద్యమాలు చేసి సాధించుకున్నవేనని, ఉదాహరణకు పంటల భీమా పథకం కావాలని వామపక్ష రైతు సంఘాలు అనేక దశాబ్దాలు పోరాడి సాధించుకున్నాయని,పంటల భీమా పథకం కావాలని వామపక్ష రైతు సంఘాలు అనేక దశాబ్దాలు పోరాడి సాధించుకున్నాయని ఒంటరి మహిళలకు పెన్షన్ కావాలని వికలాంగులకు వితంతువుల పెన్షన్లు కావాలని దేశవ్యాప్త



ఉద్యమాలను చేసిన ఫలితంగానే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఆయా రాష్ట్రాలు స్కీములు అమలు చేస్తున్నారని ఇప్పుడు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఉద్యమాలు చేస్తున్నామని కచ్చితంగా సాధించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు గా నిలబడ్డ వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అండగా నిలబడాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ,నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఉన్నారు.



# ఆధ్యాత్మిక ఆలయంలో అన్నదాన కార్యక్రమం

- అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప మాలధారణ భక్తులు
- దాతలుగా పుట్ట సూర్యనారాయణ-రవళి దంపతులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలోని ఆధ్యాతిక ఆలయంగా పేరుగాంచిన శ్రీ అమరేశ్వర ఆలయంలో పుట్ట సూర్యనారాయణ - రవళి దంపతులు అయ్యప్ప మాలధారణ భక్తులకు సోమవారం బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి పుట్ట నర్సింహాస్వామి మాట్లాడుతూ...అన్ని దానాలలోకెల్లా అన్నదానం అత్యంత గొప్పదైన దానం అని, అన్నం సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం అని అందరికీ తెలుసు. మనం తినే ప్రతి పదార్థాన్ని (ఆహారాన్ని) భగవంతుని స్వరూపంగా భావించి, దానిని ఏ మాత్రం వృథా చేయకుండా సేవించాలని గురుస్వామి హితవు పలికారు. గురుస్వామి నర్సింహాస్వామి 'భిక్ష' ప్రాముఖ్యతను వివరిస్తూ, స్వాములకు భిక్ష పెట్టడం లేదా అన్నదానం చేయడం ద్వారా సకల దోషాలు తొలగుతాయని చెప్పారు. ఒక రైతు పంచభూతాల సాక్షిగా ఎంతో కష్టపడి పంటను పండిస్తాడని, ఆ పదార్థాన్ని మనం భక్తి భావంతో, స్వామివారి నామస్మరణలతో స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాజమౌళి, లింగంపల్లి మాధవరావు, మేడిపల్లి వెంకట్ స్వామి, అమృత నగేష్, పుట్ట రాజబాపు, కొక్కు కృష్ణయ్య, సృజన్, వంగల సత్యనారాయణ (శివకేశవ ఆలయ అర్చకులు), ఐతు సాయి, నలుమూసుల సదాశివ్ మరియూ కన్నె స్వాములు కత్తి స్వాములు గురు స్వాములు పెరు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి వెలిమినేటి సంతోష వెంకటేష్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన వార్డు మెంబర్ వెలిమినేటి సంతోష,వెంకటేష్ యొక్క గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.నేను వార్డు మెంబర్ గా గెలిచాక వార్డులోని సమస్యలను అన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని వాగ్దానం చేస్తున్నాను. గ్రామ అభివృద్ధి నా లక్ష్యం నా ఆశయం సేవ చేయడమే నా జీవిత ఆశయం మీ అందరి సహాయ సహకారాలతో మాకు ఒకసారి అవకాశం ఇవ్వండి.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 08(క్రైమ్ మిర్రర్):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సహకారంతో నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నారాయణపురం గ్రామ ఓటర్ మహాశయులకు విన్నపం. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి.




# ప్రజావాణి కార్యక్రమంలో -కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట్ డిసెంబర్ 8,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జోన్ల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలను అధికారులకు వివరించారు. కొత్తపేట డివిజన్ పరిధిలో జరుగుతున్న స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ పనులు %+ఎవీజ �ు ఎవీఔూాదీ% విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయిఅని, దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ పవన్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రెండు విభాగాలు కలిసి పనిచేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జలమండలి అధికారులతో... అలాగే కొత్తపేట డివిజన్‌లోని పాత డ్రైనేజీ లైన్లు తరచుగా బ్లాక్ అవుతూ, లీకేజ్ సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని 20 సంవత్సరాల క్రితం వేసిన పాత డ్రైనేజీ లైన్లు పెరిగిన జనాభాకి సరిపోవటం లేనందున ఇబ్బంది ఎదురవుతుందని. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త పైప్‌లైన్లను వెంటనే మంజూరు చేయాలని జి.ఎం బలరాం కు విజ్ఞప్తి చేశారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ శాంతియుత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం... సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాల్లో అవగాహనా : డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 8 న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా జరగేందుకు డీసీపీ పెద్దపల్లి రామ్ రెడ్డి, ఏసీపీ పెద్దపల్లి జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి లతో కలిసి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 09 సున్నిత పోలింగ్ కేంద్రాలను ఈ రోజు సందర్శించి ఎన్నికల కోడ్ అమలు, నియమ నిబంధనలు పై, ప్రతి కేంద్రంలో ప్రజలతో డీసీపీ మాట్లాడుతూ, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని సూచించారు. ఎన్నికల సందర్భంగా సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంపొందించడం, క్రమశిక్షణ పాటించడం, శాంతి భద్రతల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. స్వేచ్ఛగా ప్రచారం చేయడం మరియు ఓటు వేయడం ప్రజాస్వామ్య హక్కు అని ప్రతి ఓటు విలువైనది. ప్రతి ఒక్కరూ ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు స్వేచ్ఛగా వినయోగించుకోవడం కీలకం అని సూచించారు. ఏసీపీ పెద్దపల్లి జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ సమస్యత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసిపి





**ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందేది ఓటు హక్కుతోనే అందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించండి: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 8 న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సున్నిత, సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ తో కలిసి కాసిపేట్ గ్రామం డండేపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి డీసీపీ ప్రజలతో మాట్లాడి.... స్వేచ్ఛగా, భయంలేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడులు, బెదిరింపులు లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని డీసీపీ ప్రజలను ప్రోత్సహించారు. గ్రామాల్లో ఎవరికైనా ఎన్నికల ప్రచారం చేయడానికి పూర్తిగా స్వేచ్ఛ ఉంటుందని శాంతియుత వాతావరణం లో పారదర్శక ఎన్నికల కోసం తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని డీసీపీ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, భద్రత, సరైన బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశించారు చేశారు. ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందేది ఓటు హక్కుతోనే అందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించండి అని డీసీపీ అన్నారు. డిసిపి గారి వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి దండేపల్లి ఎస్ ఐ తైహిసినోనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ డిసెంబర్ 8 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కమలా నగర్ కాలనీలో జరుగుతున్న వరద నీటి కాలువ (స్టార్మ్‌వాటర్ డ్రైన్) నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సారి వర్షం వస్తే కమలా నగర్ కాలనీలో నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ కాలువ నిర్మాణ పనులను చేపట్టామని పనిలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు మరియు అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చామని, ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తీర్చే వరకు మా పర్యవేక్షణ కొనసాగుతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఈ దామోదర్,ఏ ఈ హేము నాయక్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

## రామగుండం పోలీస్ కమిషనరేట్ విద్యార్థులు, మహిళల భద్రతకు షీటీం ప్రత్యేక చర్యలు: షీ టీమ్ ఎస్ ఐ లావణ్య



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్. డిసెంబర్ 8న్యూస్:** మహిళలు, విద్యార్థుల భద్రతకు షీ టీం. ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షీ టీమ్ ఎస్ ఐ లావణ్య తెలిపారు. ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోదావరిఖని, గాంధీ నగర్ విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ చేపడుతున్న భద్రత చర్యలను వివరించి, ఎవరైనా గురిచేస్తే ఇబ్బందులకు మొదట తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాత తమను సంప్రదించాలన్నారు. ఆపద సమయాల్లో డయల్ 100, అలాగే 6303023700కు ఫోన్ చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా, సోషల్ మీడియా వేదికలు, ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్లు పెరుగుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాను మంచి కోసం వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయిన వారు వెంటనే 1980 నెంబర్‌కు సమాచారం ఇస్తే వారు చర్యలు చేపడు తారన్నారు. మహిళల రక్షణకు షీటీం సభ్యులతో పలు రద్దీ ప్రాంతాలు, బస్టాండ్ల వద్ద నిఘా ఉంటుందని తెలిపారు. షీటీం సభ్యులు స్నేహ లత, మౌనిక, సురేష్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తులు శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు, మనం చేసే అభివృద్దే శాశ్వతం





**పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి,**

**పార్టీలకతీతంగా అందరికి సహాయం చేసే గుణం ఉండాలి**

**ఎన్నికలప్పుడే పార్టీలు ఎన్నికల తర్వాత అభివృద్ధి, సహాయం**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**గట్టుప్పల్, డిసెంబర్ 08(క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రచార సరళిని పరిశీలించడానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు చండూరు మండలం లోని పలు గ్రామాల ప్రజలు... స్థానిక రాజకీయ సమీకారణాలలో భాగంగా మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ మెంబెర్లను గెలిపించాలని కోరారు.. గట్టుప్పల్ మండలం తో పాటు చండూర్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.. అందరూ సమన్వయంతో సమిష్టిగా కృషిచేసి సర్పంచులను వార్డ్ మెంబర్లను గెలిపించుకోవాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు... స్వాతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 31 సబ్ స్టేషన్లు వస్తే... ఈ రెండు సంవత్సరాల్లోని 24 సబ్ స్టేషన్లు తీసుకొచ్చామని అన్నారు. గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పే విధంగా తాగుడుకు బానిసలు కాకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వైన్ షాపులను ఒంటిగంట తర్వాతే తెరిచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.. రాబోయే కాలంలో చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకొని నియోజకవర్గంలో మొత్తం సస్యశ్యామలం చేసుకుంటామని అన్నారు... ఎన్నికలప్పుడే పార్టీలు అని ఎన్నికలు అయిపోయాక పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేసుకోవాలన్నారు... నేను ఓట్ల కోసం పనిచేసే మనిషిని కాదని ప్రజల కోసం పనిచేసే మనిషినని మునుగోడు నియోజకవర్గానికి 60 కోట్ల రూపాయల విద్యుత్ అభివృద్ధి నిధులు తీసుకొచ్చానని గుర్తు చేశారు...



## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తున్నాం

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీల్లో పర్యటనలు నిర్వహిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్ కాలనీలో సోమవారం నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. దుర్గా కన్వెన్షన్ ఎదురు గల్లిలో రోడ్డు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, వీధిదీపాలు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. దశల వారిగా అభివృద్ధి పనులను నిర్వహించి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ప్రేమ్‌గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, గట్టయ్య,అంజిగౌడ్, యంజాల శేఖర్ నేత, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో పాల్గొని విజ్ఞానవంతులుగా ఎదగాలి

**లిటిల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రిన్సిపల్ హర్షిత సక్సనా**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు అన్ని రంగాల్లో పాలుపంచుకున్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని లిటిల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రిన్సిపల్ హర్షిత సక్సనా అన్నారు. మణికొండ పరిధిలోని పుప్పాలగూడ బాలాజీనగర్‌లో పేరుగాంచిన లిటిల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ పిల్లల కోసం కోవిడ్ కాలంలో సైతం ఇంటరాక్టివ్ క్లాసులను ప్రవేశపెట్టిన ఘనత తమ పాఠశాలదేనని అన్నారు. సోమవారం పాఠశాలలో స్పోర్ట్స్‌డే సందర్భంగా విద్యార్థులకు సాంతికేక పరిజ్ఞానంతో పాటు సూర్య నమస్కారం, యోగా, సేవ్ వాటర్, రైతు పంటలు, ర్నింగ్, లెమన్ స్పూన్ తదితర సాంప్రదాయ బద్ధంగా ఉండే మరెన్నో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ నితిన్ చావ్లా పాల్గొన్నారు. మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమయాన్ని కేటాయిస్తు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విజ్ఞానవంతులుగా ఎదుగుతూ తమకంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్స్ తదితర వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను, నీటి పథకంపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆస్తిపన్ను, నీటి పథకంపై ఉపశమనం కోరుతూ శేరిలింగంపల్లి జోన్ ఫెడరేషన్ సభ్యులు ఆదివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వినతిపత్రం అందజేశారు. బండ్లగూడ జాగీరు ఆల్ కాలనీస్ ఫెడరేషన్, మణికొండలోని ఆర్‌డబ్ల్యుఏల ఫెడరేషన్ సభ్యులు, తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా విలీనం చేసిన మున్సిపల్ ప్రాంతాల నివాస సంక్షేమ ఫెడరేషన్లకు ప్రతినిధ్యం వహిస్తున్న బందం మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. విలీనమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ) ప్రాంతాలలో పౌర సౌకర్యాలు, పన్నుల గురించి ముఖ్యమైన విజ్ఞప్తులను సమర్పించారు. విలీనం చేయబడిన అన్ని జీహెచ్‌ఎంసీ ప్రాంతాలలో వార్షిక అద్దె విలువ(ఏఆర్‌వీ) పద్ధతి ఆధారంగా యూనిఫాం ఆస్తిపన్ను నిర్మాణాన్ని అమలు చేయాలన్నారు. ప్రస్తుతం మూలధన విలువ(సీవీ) పద్ధతితో పోలిస్తే ఈ పద్ధతి గణనీయంగా తక్కువ భారం అని ప్రతినిధి బందం నొక్కి చెప్పారు. కొత్తగా విలీనమైన జీహెచ్‌ఎంసీ ప్రాంతాలలోని నివాసితులందరికి 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి పథకాన్ని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను త్వరితగతిన స్పందించాలని మంత్రి ప్రభాకర్ వెంటనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ని సంప్రదించి ఆస్తిపన్ను, నీటి పథకం డిమాండ్లపై వేగవంతమైన సమీక్ష, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని మంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. మంత్రిని కలిసిన వారిలో రమణ, మహేష్, వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభన్, రాధాకష్ణ, రవిరాజా, మహేందర్‌రెడ్డి, రాజేందర్, ఆంజనేయుల తదితరులున్నారు.



# పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 08:** పంచాయతీ ఎన్నికల సంపూర్ణ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన చండుగొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్.ఓలు, ఏఆఓలతో సమావేశమై ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నియమ నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు నిర్వహిస్తున్న రికార్డులను విపులంగా పరిశీలించిన ఆయన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది నుండి పోస్టల్ బ్యాలెట్ జారీ చేసే సమయంలో ఫారం%-%17, డ్యూటీ ఆర్డర్ కాపీని తప్పనిసరిగా పరిశీలించాలని, పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సంతకం స్పష్టంగా ఉండాలని, అదే లేకపోతే ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన భోజన ఏర్పాట్లు, రూట్‌వారిగా మెటీరియల్ పంపిణీ, రవాణా ప్రణాళికలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్‌కు పంపిణీ చేసే దశల్లో అత్యంత జాగ్రత్తలు, భద్రతా చర్యలు పాటించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.



# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి.

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 08 :** భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెయన్స్ టీం చెక్పోస్టును జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తనిఖీ చేశారు. చెక్పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియో గించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం రాజేంద్రనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన సి.శంకర్(46) అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాడు. సెప్టెంబర్ 9వ తేదీన మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేశారు. అయినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వెండి పతకం సాధించిన ప్రగతి మహావాది

# గండిపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు

**గండిపేట(క్రైం మిర్రర్):** ఇస్తాంబుల్‌లో జరిగిన ఆసియా మహిళల మాస్టర్స్ అండ్ ఓపెన్ క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్%-%2025లో ప్రగతి మహావాది వెండి పతకం సాధించింది. సంపూర్ణ శక్తిమంతురాలు ప్రగతి మహావాదిని గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, ఎక్స్ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్, నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణ పతకం సాధించిన

**తొలి తెలుగు నటి ప్రగతి మహావాది**

పట్టుదల ఉంటే అసాధ్యం కానిది ఏదీ లేదని నిరూపించారు. టాలీవుడ్ నటి ప్రగతి మహావాది. క్యారెక్టర్ యాక్ట్రెస్ గా గుర్తింపు పొందిన ప్రగతి సరదాగా జిమ్ ప్రారంభించి వెయిట్ లిఫ్టింగ్ వైపు అడుగులు వేసి కేవలం రెండేళ్ల సాధనలోనే రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లారు. ఇప్పుడు ఏకంగా ఆసియా గేమ్స్ లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఒక స్వర్ణం, రెండు కాంస్య పతకాలను గెలుచుకుని భారతీయ జెండా రెపరెపలాడించాలన్నారు. ఈ విజయం స్వచ్ఛమైన క్రమ శిక్షణ, అంకితభావం, సంకల్పంపై నిర్మించబడిందన్నారు. స్క్వాట్‌లో వెండి పతకం, బెంచ్‌ప్రెస్‌లో వెండి పథకం, సాధించారన్నారు. రానున్న రోజుల్లో ప్రగతి మహావాది మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు..



# రాజకీయాలకతీతంగా మానేకు ఓట్లు వేయాలి

**కదం తొక్కిన బిఆర్ఎస్ కూటమి**

**భద్రాచలంలో భారీ ర్యాలీ.**

**పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన.**

**పట్టణాభివృద్ధికి కృషి చేస్తా : మానే**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 08 :** సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతిస్తున్న బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచలం పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అంబేద్కర్ సెంటర్లో తొలుత మానే రామకృష్ణ సతీమణి మానే లక్ష్మి తన భర్త విజయాన్ని కోరుతూ తన భర్తకు పూలదండవేశారు. తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేశారు. అంబేద్కర్ సెంటర్, యు బి సెంటర్, తాత గుడి సెంటర్, రాజ వీధి, రామాలయం వీధుల గుండా ఈ ప్రదర్శన సాగింది. అడుగడుగునా మానే రామకృష్ణకు అపూర్వ స్వాగతం లభించింది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మానేకు పూలదండలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు

**రాజకీయాలకతీతంగా మానేయకు ఓట్లు వేయాలి : రావులపల్లి.**

ప్రజాసేవ కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టిన మానే రామకృష్ణకు రాజకీయాలకతీతంగా ప్రజలందరూ ఓట్లు వేసి భద్రాచలం సర్పంచిగా గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ కూటమి వార్డు మెంబర్లను కూడా గెలిపించుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. మానే ప్రజల మనిషి అని, ప్రజల కోసమే నిత్యం పోరాటంలో నిలబడ్డారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసే ఇటువంటి నేతలనే ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు

**భద్రాచలం ప్రజలు ఆలోచన పరులు : బండారు రవికుమార్.**

భద్రాచలం ప్రజలు ఆలోచనపరులని, ఎన్నో సందర్భాల్లో సరైన తీర్పునిచ్చారని, ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా చక్కని ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే, వివాద రహితుడైన, సేవ గుణం కలిగిన మానే రామకృష్ణ కే అత్యధిక ఓట్లను కట్టబెడతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ పేర్కొన్నారు. మానే విజయం పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రజలు మానే మాట చెబుతున్నారని వెల్లడించారు. నిజాయితీపరులను గెలిపించిన చరిత్ర భద్రాచలానికి ఉందని గుర్తు చేశారు. కుట్రలు, కుతంత్రాలతో కొంతమంది నేతలకు తాత్కాలిక ఆనందాలు పొందినా, ప్రజల ఆలోచన ఎల్లప్పుడూ నీతి కలిగిన నేతల వైపే ఉంటుందని తెలిపారు. ప్రజా క్షేత్రంలో అధర్మానికి చోటు లేదన్నారు. రామకృష్ణ గెలుపును ఎవరు ఆపలేరని వెల్లడించారు

**భద్రాచలం పట్టణాన్ని సొంత బిడ్డలా చూసుకుంటా : మానే రామకృష్ణ.**

భద్రాచలం పట్టణ అభివృద్ధికి శక్తివంచన మేర కృషి చేస్తానని, తన సొంత బిడ్డలా పట్టణాన్ని చూసుకుంటానని బిఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని 20 వార్డులను తీర్చిదిద్ది మోడల్ పట్టణంగా భద్రాచలాన్ని మారుస్తానన్నారు. ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీలో ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ కన్వీనర్ అకోజ్ సునీల్ కుమార్, కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కోటగిరి ప్రబోధ్ కుమార్,ప్రేమ్ కుమార్, బచ్చు శ్రీను,సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, గోండ్వాన దండకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్, వివిధ వార్డు అభ్యర్థులు, బిఆర్ఎస్,సిపిఎం, గోండ్వానా దండకారణ్యం పార్టీ,ఆదివాసి జేఏసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దానం రామ సోక్కం ను బలపరచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్నాథ్ పల్లి గ్రామ ప్రజలకు,మా అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు,నేను గుర్నాథ్ పల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను. నా యొక్క ఫుట్ బాల్ గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.గ్రామ ప్రజలకి సేవ చేయడమే నా కోరిక నాఆశయం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలలో మండలంలోనే గుర్నాథ్ పల్లి గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.గత 30 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశాను.గ్రామంలో ఉన్నటువంటి సమస్యలైన కాలనీవాసులకు కరెంటు పోల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్మశాన వాటిక వరకు రోడ్డు,సిసి రోడ్లు, దుర్గమ్మ గుడి వరకు సిసి రోడ్డు వేయించడం వయోవృద్ధులు వితంతువులు వృద్ధాప్య పింఛన్లు ఇప్పించడం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం,ఆంజనేయస్వామి గుడి నిర్మాణం అక్కడి వరకు సి సి రోడ్డు వేయించడం ఎస్సీ కాలనీ వాసులకు ముత్యాలమ్మ గుడి, కమిటీ హాల్ నిర్మాణం చేపట్టడం,గ్రంథాలయం ఏర్పాటు చేయించడం గుర్నాథ్ పల్లి నుండి లోతుకుంట వరకు బీటీ రోడ్డును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయించడం,నేను సర్పంచ్ గా గెలవగానే పైన చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తానని వాగ్దానం చేస్తున్నాను. వార్డు మెంబర్ గా బద్దుల చంద్రమ్మ, వారిని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంఫీ యాదయ్య తోట నవీన్ తోట యాదయ్య పురమా బాల నరసింహ బాసాని బిక్షపతి బద్దుల పాపయ్య పంతుల యాదగిరి తోట చెన్న కిష్టయ్య తోట నరసింహ తోట యాదయ్య తోట ఉపేంద్ర కల్లూరి గౌరమ్మ బద్దుల పద్మమ్మలు మీ అందరి సహాయసహకారాలు మరియు గ్రామ ప్రజల యొక్క ఆశీర్వాదాలు మాపై ఉంచి మమ్ముల్ని దీవించి ఆశీర్వదించండి.



# ప్రచార హోరులో గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్

**మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి**

**మీరు అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా.**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 08:** డిసెంబర్ 11 న జరగనున్న సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పాదించి తెలుగుదేశం పార్టీ, సీపీఎం , సీపీఐ పార్టీల బలపర్చిన ప్రజా కూటమి అభ్యర్థిగా విస్తృతంగా పర్యటిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్. ముత్యాలంపేట బసప్ప క్యాంపు శివం టాకీస్ మీదిగా భారీ ర్యాలీతో గోదారమ్మ క్యాంప్ శ్రీరాంపురం కాలనీ వరకు వెళ్లారు వార్డ్ నెంబర్లు భారీ ఎత్తున ర్యాలీతో హాజరయ్యారు ఈ సందర్భంగా కిషోర్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మీలో ఒకడిగా ఉంటూ సారపాక పట్టణంలో ప్రతీ ప్రదేశంలో పర్యటిస్తూ సారపాకలోని సమస్యలు అన్ని గమనించాను. మీ యొక్క అభిష్టాలను తెలుసుకున్నాను.మీ అందరి ఆశీర్వాదంతో నన్ను సారపాక సర్పంచ్ గా గెలిపిస్తే సారపాక పట్టణంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి కూడా సిమెంటు రోడ్లు వేయిస్తాము.ప్రతీ ప్రాంతానికి డ్రైనేజీలు నిర్మించి, మురుగు నీటి నిర్వహణ చేపడుతాం. సారపాకలో ఇంటర్ %డ% డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం.ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం చేపడుతాము.పారిశుధ్య ప్రణాళిక పక్కాగా అమలు పరచి స్వచ్ఛ సారపాక ను నిర్మిస్తాం. పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తాం.ఎవరికీ అభ్యంతరం లేని రీతిలో ఇంటిపన్నుల సమస్యను పరిష్కరిస్తాం.ఇంటి నిర్మాణానికి బ్యాంకు లోను ఇప్పుటకు ముందుకు వారు వచ్చిన ఎడల గ్రామ పంచాయతీ నుండి సహకరిస్తాం.గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిర్థీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తాం.ప్రతీ ప్రదేశానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహిస్తాం. పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల సహాయార్థం గ్రామ పంచాయతీలో సహాయకేంద్రం ఏర్పాటు చేస్తాం.సుదీర్ఘకాలం నుండి పరిష్కారానికి నోచుకుని స్మశాన వాటిక సమస్యను తీరుస్తాం. అన్ని సౌకర్యాలతో పార్కును నిర్మిస్తాం.ఇంటర్నెట్తో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తాం, పోటీ పరీక్షలకు అవసరం అయిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతాం.సీనియర్ సిటిజన్స్కు కార్యాలయం ఏర్పాటు చేసి, వారి కాలక్షేపానికి కావల్సిన సౌకర్యాలు సమకూర్చుతాం.యువత స్వయం ఉపాధికి కావల్సిన శిక్షణ అందజేస్తాం.ఐటీసీ కర్మాగారంలో స్థానిక యువతకు ప్రాధాన్యతాకు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.వారంతపు సంతకు సరియైన స్థలం ఎపిక చేసి అన్ని సామాన్లులతో సంతను నిర్వహిస్తాం అని సారపాక సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్ అన్నారు.